నియోజకవర్గ చిలకలూరిపేట ముఖచిత్రం

కొండవీడును గుర్తించిన మహానేత



కొండవీడు కోట

కొండవీడు ప్రముఖ పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతోంది. మహానేత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి హయాంలో రూ. 5 కోట్లు మంజూరు చేయడంతో కొండవీడు అభివృద్ధికి బీజాలు పడింది. దీనివల్ల నేడు వందల కోట్ల అభివృద్ధితో ప్రముఖ పర్యాటక కేంద్రంగా రూపుదాల్చింది. ప్రఖ్యాతి గాంచిన వెన్నముద్ద వేణుగోపాలస్వామి దేవాలయం ఇక్కడి చెంఘీజ్ ఖాన్‌పేటలోనే ఉంది. చిలకలూరిపేటలోని కావూరు, పురుషోత్తమపట్నం తదితర గ్రామాల్లో కోటప్పకొండ తిరునాళ్లకు సందర్భంగా ఏర్పాటు చేసే విద్యుత్‌ప్రభలు ప్రసిద్ధి గాంచాయి.

చిలకలూరిపేట పట్టణ ఏరియల్‌వ్యూ



ఉద్దండుల కోట.. చిలకలూరి పేట



చిలకలూరిపేట: చిలకలూరిపేట నియోజకవర్గం రాజకీయంగా చైతన్యవంతమైనది. కమ్యూనిస్టు, స్వతంత్య్ర పార్టీ, ఇండిపెండింట్, కాంగ్రెస్, టీడీపీ, వైఎస్సార్ సీపీ ఇలా అన్ని పక్షాలకు ఎన్నికల్లో ఇక్కడి ఓటర్లు పట్టం కట్టారు. వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రామిక కేంద్రంగానూ ఈ ప్రాంతం విరాజిల్లుతోంది. అత్యధిక శాతం వ్యవసాయ రంగంపైనే ఆధారపడినా, రెండో పార్శ్వంగా పత్తి, పొగాకు పరిశ్రమలు నెలకొని ఉంటాయి. ఇక్కడ కాటన్, టుబాకో పరిశ్రమలు విస్తరించి ఉండటంతో కాటో సిటీగా పేరుగాంచింది. నియోజకవర్గంలో చిలకలూరిపేట, యడ్లపాడు, నాదెండ్ల మండలాలు అంతర్భాగంగా ఉంటాయి.

1952లో తొలిసారి ఎన్నికలు

నియోజకవర్గానికి 1952లో తొలిసారి ఎన్నికలు జరిగాయి. ఇప్పటి వరకు నియోజకవర్గానికి 13 సార్లు ఎన్నికలు నిర్వహించారు. 1957, 1962 నియోజకవర్గం అప్పటి ఉమ్మడి ప్రకాశం జిల్లా మార్టూరులోకి వెళ్లింది. తిరిగి 1967 నుంచి నేటి వరకు చిలకలూరిపేట నియోజకవర్గంగానే కొనసాగుతోంది. 1952 ఎన్నికల్లో సీపీఐకు చెందిన కరణం రంగారావు, కాంగ్రెస్ పార్టీకి చెందిన పి నాగయ్యపై గెలుపొందారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో నిర్వహించిన ఎన్నికల్లో గెలుపొందిన ఏకైక అభ్యర్థి. 1967 ఎన్నికల్లో బుచ్చయ్య 672 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1972 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొబ్బాల సత్యనారాయణ 37,856 ఓట్లు సాధించారు. 1978 ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా సోమేపల్లి సాంబయ్య పోటీ చేసి 42,892 ఓట్లు సాధించారు.


రాష్ట్రంలో తొలిఎత్తిపోతల పథకానికి బీజం వేశారు. టీడీపీ ఆవిర్భావం తరువాత 1983లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి డాక్టర్ కాజా కృష్ణమూర్తి 24,666 ఓట్ల మెజార్టీతో ఆ ఎన్నికల్లో గెలుపొందారు. తిరిగి ఏడాదిన్నర వ్యవధిలో 1985లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోమేపల్లి సాంబయ్య 4,874 మెజార్టీతో గెలుపొందారు. 1989 ఎన్నికల్లో టీడీపీ తరుపున డాక్టర్ కందిమళ్ల జయమ్మ 949 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1994 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సోమేపల్లి సాంబయ్య 131 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1999లో ప్రత్తిపాటి పుల్లారావుకు టీడీపీ తరుపున పోటీ చేసి గెలుపొందారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి మర్రిరాజశేఖర్ 212 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అయితే సాంకేతిక కారణాలతో పోటీలో లేకున్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉన్న మల్లాది శివన్నారాయణకు 8,700పై చిలుకు ఓట్లు లభించాయి. 2009 ఎన్నికల్లో టీడీపీకి చెందిన ప్రత్తిపాటి పుల్లారావుకు 73,399 ఓట్లు లభించగా, కాంగ్రెస్‌పార్టీ తరుపున పోటీ చేసిన మర్రి రాజశేఖర్‌కు 57,586 ఓట్లు లభించాయి. దీంతో పుల్లారావు 19,813 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2014 ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీ చేసిన ప్రత్తిపాటి పుల్లారావుకు గెలుపొందారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరుపున పోటీ చేసిన విడదల రజినికి 93,824 ఓట్లు లభించగా, టీడీపీ తరుపున పోటీ చేసిన ప్రత్తిపాటి పుల్లారావుకు 85,523 ఓట్లు లభించాయి. దీంతో విడదల రజని 8,301 ఓట్లతో విజయం సాధించారు.

దేశవిదేశాల్లో ప్రఖ్యాతి

జిల్లాలో మొట్టమొదటిసారిగా పరిశ్రమలు కేంద్రీకృతమై పొగాకు, పత్తి ఆధారిత జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లులకు కేంద్రంగా నిలచింది. 250 పైబడిన పరిశ్రమల్లో వేలాది మంది కార్మికులు పనిచేస్తుంటారు. పత్తి, మిరప పంటలకు ప్రసిద్ధి. వర్షాధారంపైనే పంటలు సాగు చేస్తారు. నియోజకవర్గంలో ఓగేరు, కుప్పగంజి, నక్కవాగులు ప్రవహిస్తుంటాయి. వాగులపై ఏర్పాటు చేసిన 169 ఎత్తిపోతల పథకాలు కొంత మేర పంటలు సాగుకు ఉపయోగపడుతుంటాయి. ఎత్తిపోతల పథకం రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా చిలకలూరిపేట మండలంలోని గోపాళంవారిపాలెంలో ఏర్పాటైంది.

వైఎస్సార్ సీపీ హయాంలో అభివృద్ధి

వైఎస్సార్ సీపీ హయాంలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్, నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, మల్టీపర్పస్ గోదాములు, 100 పడకల ఏరియా ప్రభుత్వాసుపత్రి, రోడ్లు, డ్రైన్లు, గురుకుల పాఠశాలల నిర్మాణం, అమృత్, గ్రామీణ తాగునీటి పనులు వంటి వాటి ద్వారా రూ. 2వేల కోట్లకు పైగా అభివృద్ధి పనులు జరిగాయి. రూ. 900 కోట్లతో నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు త్వరలో పూర్తి కానున్నాయి.



చెన్నై-కోల్‌కత్తా 16 నంబర్ జాతీయ రహదారికి ఇరువైపులా నియోజకవర్గం విస్తరించి ఉంటుంది. భౌగోళికంగా 505. 65 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో ఉన్న నియోజకవర్గానికి తూర్పున ప్రత్తిపాడు నియోజకవర్గం, పడమర నరసరావుపేట, ఉత్తరాన తాడికొండ నియోజకవర్గంలోని ఫిరంగిపురం, దక్షిణంవైపు బాపట్ల జిల్లా మార్టూరు సరిహద్దులుగా ఉన్నాయి.

ప్రస్తుతం జనాభా: 3,14,602

మొత్తం ఓట్లు : 2,26,646

పురుషులు: 1,08,392

స్త్రీలు: 1,18,205

ఇతరులు 49




2009 నియోజకవర్గాల పునర్విభజనలో గతంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉన్న ఉన్నవ, తుర్లపాడు, సందెపూడి గ్రామాలను నియోజకవర్గంలోని యడ్లపాడు మండలంలో కలిపారు.

ఐటీసీ గ్లోబల్ స్పైసెస్ ప్రాసెసింగ్ యూనిట్



కొండవీడు ఘాట్ రోడ్డు



2019 నుంచి 2024 జనవరి వరకు వివిధ పథకాలతో లబ్ధి

పథకం	లబ్ధిదారులు	లబ్ధి (రూ.కోట్లలో)
జగనన్న అమ్మఒడి	9,492	27.48
వైఎస్సార్ పెన్షన్ కానుక	41,788	412.43
జగనన్న విద్యాదీవెన	20,343	51.67
జగనన్న వసతి దీవెన	15,314	18.23
వైఎస్సార్ చేయూత	24,104	70.13
జగనన్న చేదోడు	2,560	3.50
వైఎస్సార్ ఆసరా	45,090	116.36
వైఎస్సార్ సున్నా వడ్డీ	52,999	13.76
వైఎస్సార్ కాపు నేస్తం	1,950	7.57
వైఎస్సార్ వాహనమిత్ర	1,694	4.73
జగనన్న తోడు	3,725	1.73
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	4,207	10.61
వైఎస్సార్ బీమా	633	12.65
వైఎస్సార్ రైతు భరోసా	24,026	106.08
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	10,600	45.07
పంటబీమా	6,170	5.02
సున్నా వడ్డీ పంట రుణాలు	5,434	1.81
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	3,778	2.79
కోవిడ్ సహాయం	53,743	5.36
వైఎస్సార్ నేతన్న నేస్తం	311	2.32
వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా	35	0.32
అర్చకులు, ఇమామ్‌లు, పాస్టర్లకు	228	0.15
వైఎస్సార్ లా నేస్తం	15	0. 07
మొత్తం		920.47
నాన్ డీబీటీ పథకాలు		
ఇళ్ల స్థలాలు	10,438	108.67
గోరుముద్ద	13,259	13.11
జగనన్న విద్యాకానుక	14,674	10.39
రైస్ కార్డ్స్	80,881	174.27
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	5,754	10.54
జూస్ ట్యాబ్స్	2,083	2.69
మొత్తం		319.67

పారిశ్రామిక వృద్ధి

పారిశ్రామిక రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పారిశ్రామిక దిగ్గజం ఐటీసీకి ఇచ్చిన సహకారమే ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. యడ్లపాడు మండలం వంకాయలపాడు-మైదవోలు ప్రాంతాల్లో మహానేత డాక్టర్ వైఎస్సార్ ఏర్పాటు చేసిన స్పైసెస్ పార్కులో 2020లో గ్లోబల్ స్పైసెస్ ప్లాంట్‌కు ఐటీసీ శ్రీకారం చుట్టింది. రూ.200 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో నిర్మించే ఈ ప్లాంట్ తొలిదశను 2022 నవంబర్ 11వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. మిర్చితోపాటు అల్లం, పసుపు, ధనియాలు, యాలకులు వంటి 15 రకాల సేంద్రియ సుగంధ ద్రవ్యాలను ఏటా 20వేల మెట్రిక్ టన్నుల దాకా ప్రాసెస్ చేసి ఇక్కడ నుంచి ఎగుమతి చేస్తారు. ఈప్లాంట్ రెండోదశ కూడా పూర్తయితే దేశంలోనే కాదు ఏకంగా ఆసియా ఖండంలోనే అతిపెద్ద సుగంధ ద్రవ్యాల ప్రాసెసింగ్ యూనిట్‌గా నిలుస్తుంది. 6.2 ఎకరాల్లో స్థాపించిన ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 1500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ ప్రాంతంలోని 14 వేల మంది రైతులకు ప్రయోజనం కలుగుతుంది.

క్లుప్తంగా

ఎమ్మెల్యే అభ్యర్థి కావటి పర్యటన ఇలా

చిలకలూరిపేట: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు శుక్రవారం నాటి ఎన్నికల ప్రచార కార్యక్రమాలు ఇలా ఉన్నాయి. ఉదయం 7 గంటలకు పట్టణంలోని 24 వార్డులో కల్యాణి సెంటర్ నుంచి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు చిలకలూరిపేట మండలంలోని గంగన్నపాలెం, కోమటినేని వారి పాలెం గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్‌తో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. తదుపరి రాత్రి 7గంటలకు యడ్లపాడు మండలం సొలస గ్రామంలో ఇరువురు నాయకులు ప్రచారంలో పాల్గొంటారు. అనంతరం రాత్రి 9 గంటలకు నాదెండ్లలో ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారు.

వైఎస్సార్ సీపీ పాలనలోనే కల నెరవేరింది

- ఏడాదిలో వరికపూడిశెల పూర్తి చేస్తాం
- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

బొల్లాపల్లి: ఏడు దశాబ్దాల వరికెపూడిశెల కల వైఎస్సార్ సీపీ పాలనలో నేరవేరిందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బోడిపాలెం తండా గార్లదిన్నె, షోలాయపాలెం, గండిగనుమల, పైతండా, దొమలగుండం, తండాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో దేవాలయాల్లో పూజలు, చర్చిలో ప్రార్థనలు చేశారు. ఆయా గ్రామాల్లో ప్రచారంలో ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడుకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ప్రధాన వీధుల్లో ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ వరికెపూడిశెల ఎత్తిపోతల పథకం ఏడాదిలో పూర్తి చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి నిర్మాణ పనులకు ప్రారంభించారని, పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రాంతంలోని చెరువులకు గలగల పారుతూ జలకళ సంతరించుకుంటాయని, నీటి సమస్య ఉండదని భరోసా ఇచ్చారు. ఎత్తిపోతల పథకంకు అన్ని అనుమతులు వైఎస్సార్ సీపీ పాలనలో జగనన్న ఆధ్వర్యంలోనే వచ్చాయని గుర్తు చేశారు. గత పాలకులు శంకుస్థాపనలకే పరిమితమయ్యారని పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. మహిళల అభ్యున్నతికి పాటుపడిన ప్రభుత్వం వైఎస్సార్ సీపీ అని, గత చంద్రబాబు పాలనలో మహిళల కోసం ఎ పథకమైన అమలు చేశారని ప్రశ్నించారు. అసెంబ్లీలో మండల త్రాగునీటి సమస్య గురించి పలు పర్యాయాలు చర్చించామని, గత పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న జీవీ అసెంబ్లీలో ఎనాడైన నీటి సమస్య గురించి అడిగిన దాఖలాలు లేవని విమర్శించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



ప్రచారంలో వైఎస్సార్ సీపీ ప్రచారానికి నీరాజనం పలుకుతున్న ప్రజలు

సకుటుంబ సపరివారంగా..



సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గెలుపును కాంక్షిస్తూ ఆయన కుటుంబసభ్యులు నూజెండ్ల మండలం లింగముక్కపల్లి గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ఎమ్మెల్యే బొల్లా వినుకొండ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని కరపత్రాల రూపంలో అందజేశారు. అలాగే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌ను అఖండ గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కుమార్తె మణికుమారి, అల్లుడు గంగాధర్ ఇంటింటికీ తిరిగి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

–వినుకొండ(నూజెండ్ల)

ప్రజా సంక్షేమం జగనన్న అజెండా

- అధికారమే కూటమి అజెండా!
- వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు
- ముమ్మరంగా నాదెండ్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం



ఎమ్మెల్యే అభ్యర్థి కావటికి తమ సంఘీభావం తెలుపుతున్న గ్రామస్తులు



నాదెండ్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న కావటి మనోహర్ నాయుడు

నాదెండ్ల: అధికారమే లక్ష్యంగా ఏర్పడ్డ అనైతిక కూటమి టీడీపీ, జనసేన, బీజేపీ అని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు విమర్శించారు. మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామంలో గురువారం పర్యటించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చిన కావటిని పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద నుంచి బీసీకాలనీ, రామాపురం కాలనీ, ఎస్టీ కాలనీ, చైతన్య నగర్, చినమాలపల్లి, అంబేడ్కర్ కాలనీల్లో అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా గ్రామ కూడళ్లలో ప్రజల మధ్య ఉపన్యసించారు. రూ.38 కోట్ల సంక్షేమ, అభివృద్ధి పనుల లబ్ధి నాదెండ్ల గ్రామ ప్రజలకు చేకూరిందన్నారు. కూటమి పార్టీలకు ప్రజాసంక్షేమంతో పనిలేదని, వారికి కావాల్సింది అధికారం మాత్రమే అన్నారు. ప్రజల కోసం ఏం చేస్తామన్న విషయాన్ని విస్మరించి, జగన్‌ను గద్దెదించడమే కూటమి లక్ష్యమని చెప్ప డం ప్రతిపక్ష పార్టీల కుట్ర రాజకీయం స్పష్టం అవుతుందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను ఫ్యాన్ గుర్తుపై తమ పవిత్రమైన రెండు ఓట్లను వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా, జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఎంపీపీ తలతోటి రాణి, ఏఎంసీ చైర్మన్ గొంటు శ్రీనివాస రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అల్లడి రవి, నాదెండ్ల, గణపవరం సొసైటీ చైర్మన్లు మంగు ఏడుకొండలు, కురుగుట్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీలు యల్లారావు, ఏసమ్మ, అంకమ్మ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర, నాయకులు కాట్రగడ్డ రామకృష్ణ, కోనేటి నాగయ్య, నల్లమోతు రామారావు, పట్టాభి, పెదసాంబయ్య, చెంచురాజు, జి.అప్పారావు, మిరియాల కోటయ్య, పుల్లగూర ర మేష్, కాంద్రు శేషయ్య, దార్ల పరమేశ్వరరావు, కుంచాల రామారావు పాల్గొన్నారు.

మేమేం పాపం చేశామయ్యా

- ప్రతిపక్షాల నిర్వాకంపై దుమ్మెత్తిపోసిన అవ్వా-తాతలు
- పింఛన్‌దారులను వీడని కష్టాలు
- పింఛన్ల కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు

యడ్లపాడు, ఈపూరు: వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రతినెలా ఒకటో తేదీ తెల్లవారుజాము నుంచే లబ్ధిదారులు వలంటీర్ల ద్వారా పింఛన్ సొమ్ము అందుకునే వారు. కూటమి పార్టీల కుట్ర కారణంగా గతరెండు నెలలుగా పింఛన్ సొమ్ములు అందుకోవడం ప్రహసంగా మారుతోంది. గతనెల సచివాలయాల వద్ద పడిగాపుల కాసిన అవ్వాతాతలు ఈసారి బ్యాంకుల వద్దకు వచ్చి మరిన్ని ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి ఆటోల్లో ప్రయాణించడం, జనం ఎక్కువగా ఉన్నందున బ్యాంకుల వద్ద గంటల తరబడి వేచి ఉండటం, ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున అందుకు సరిపడ వసతులు అక్కడ లభించక పోవడంతో వృద్ధుల బాధ మాటల్లో వర్ణించలేము. ఈరోజైన తమ పెన్షన్ డబ్బులు చేతికి అందుతాయా లేక మరో రోజు ఈ ఇక్కట్లు పడాల్సిందేన అంటూ ఆందోళనకు గురవుతున్నారు. బ్యాంకుల్లో ఒక్కసారిగా వచ్చిన వారికి కూర్చునేందుకు..దాహార్తి వేసే తాగేందుకు నీరు లేవంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెన్షన్ కోసం బ్యాంక్ పాస్‌బుక్‌తో వస్తే ఆధార్ కార్డు కావాలని అడగటంతో దానికి కోసం పక్కన వాళ్లచే కుటుంబ సభ్యులకు ఫోన్లు చేసి తెప్పించుకునే వాళ్లు, ఎవరూ లేని వారు నేరుగా తిరిగి ఇంటికి వెళ్లి రావాల్సి వస్తుంది. వారి పింఛన్ కష్టాలు వారి మాటల్లోనే....



యడ్లపాడులోని ఎస్‌బీఐ బయట ఎండలో క్యూకట్టిన పింఛన్ దారులు



గణపవరంలో బీసీ పాయింట్ వద్ద పడిగాపులు ..

ఇంటికొచ్చి ఇచ్చేవాడు పింఛన్



ఎప్పుడు ఒకటో తేదీనే వలంటీర్ ఇంటికే వచ్చి పింఛన్ ఇచ్చేవాడు. పింఛన్ కోసం ఉన్నవ గ్రామంనుంచి యడ్లపాడు 5 కిమీ వచ్చా. ఇక్కడ బ్యాంక్‌లో పాస్‌బుక్ చూసిన అధికారులు ఇన్‌యాక్టివ్‌లో ఉంది. ఆధార్‌కార్డు యాక్టివ్ చేసుకోవాలన్నారు. దీనికోసం ఇంకోరోజు వృథా అవుతోంది. వలంటీర్ లేని ఇబ్బంది స్పష్టంగా కనిపిస్తోంది. పాత కష్టాలు మళ్లీ వచ్చాయనిపిస్తోంది.

–కొండెపొగ రవి, ఉన్నవ

ఈ కష్టం మళ్లీ రాకూడదు!



పింఛన్ కోసం గంటల తరబడి లైన్‌లో నిలబడాల్సి వస్తుందని, ఇలాంటి కష్టం గతంలో ఎప్పుడూ పడలేదు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు లేవు. ఇది కావాలని చంద్రబాబు ఇంకొందరు కలసి చేసిన దుశ్చర్య.

–ఆదెమ్మ, ఈపూరు

పింఛన్ కోసం రోడ్డెక్కించారు



గత కొన్ని సంవత్సరాలుగా వలంటీర్ల వచ్చి పింఛన్ ఇళ్ల వద్ద ఇస్తుంటే మాకు అర్థం కాలేదు. ఇప్పుడు బ్యాంక్‌కు వచ్చి తీసుకోవాలంటే నరక యాతన అనుభవిస్తున్నాం. ఇలానే ప్రతినెలా అయితే పింఛన్ కోసం వచ్చేవారు నానా ఇబ్బందులు పడతారని అన్నారు.

–సామ్రాజ్యం, ఈపూరు

ఎంత పనిచేశావు బాబు!



మాది శానంపూడి గ్రామం నాపేరు పాపసాని మంగమ్మ నేను ఉదయం 10 గంటలకు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకుకు వచ్చా. నా బ్యాంకు ఖాతాలో గడిచిన ఆరు నెలలు నుంచి ఆర్థిక లావాదేవీల నిర్వాహణ లేనందున మా గ్రామంలోని బ్యాంకు మిత్ర బ్యాంకుకు వెళ్లమని చెప్పింది. దీంతో ఉదయం నుంచి పడికాపులు కాస్తున్నా ఎట్టకేలకు మధ్యాహ్నం 2 గంటలకు సమస్య పరిష్కారించి నగదు ఇచ్చారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తెల్లవారుజామున మాఇంటికి వలంటీరు ఇచ్చి నేరుగా పింఛను నగదు అందజేశారు. ఇలాంటి ఆగచాట్లు నుంచి మాకు విముక్తి కల్గించాలి.

– పాపసాని మంగమ్మ, శానంపూడి

పొద్దున్నే పింఛన్ చేతికిచ్చేవారు



తెల్లవారుజామున మేము నిద్రలేవక ముందే వలంటీర్ ఇంటి తలుపు కొట్టి పింఛన్ ఇచ్చేవాడు. ముసలోళ్లు, మోకాళ్లు అరిగి నడవలేని వారు సైతం ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో బ్యాంకుల కొచ్చి చూడండి. ఖాతాల్లో డబ్బులు పడ్డాయో లేదోనని ఆందోళన, పడితే వాటిని తీసుకోవడం చేతగాక ఇబ్బందులు. వీళ్లను ఇబ్బందులు పాలు చేస్తే ఏం వస్తుంది. పాపం, శాపం తప్పా.

–యాదలి అన్నపూర్ణమ్మ, యడ్లపాడు ఎస్సీకాలనీ

క్లుప్తంగా

ఆ గ్రామాల్లో ఓటు వేసే భద్రత కల్పించాలి

జిల్లా ఎన్నికల అధికారిని కోరిన వైఎస్సార్ సీపీ లీగల్ సెల్



నరసరావుపేట: నియోజకవర్గ పరిధిలోని కర్లగుంట, గోగులపాడు, యల్లమంద, ఇస్సప్పాపాలెం, పమిడిపాడు, పరగటిచర్ల, రావిపాడు, తుంగపాడు గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశాలు కల్పించాలని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ న్యాయవాదులు కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి ఎల్.శివశంకర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల నిర్వహణకు ఆయా గ్రామాల్లో పోలీసు బందోబస్తు, వెబ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ లేకపోతే సాధారణ ప్రజలు ఓటు వేసే పరిస్థితి లేదని వివరించారు.ఆయా గ్రామాల్లో పోలీసులతో బందోబస్తు పెంచాలని, శాంతిభద్రతల పర్యవేక్షణతో ఓటర్లకు రక్షణ కల్పించి, ఓటు వేయించాలని కోరారు.వైఎస్సార్‌సీపీ చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ కాకుమాను బాల హనుమంత రెడ్డి, మహిళా న్యాయవాది మద్ది సుభాషిణి తదితరులున్నారు.

సేవలు అందించలేనప్పుడు ఎందుకీ ఉద్యోగం?!

మూకుమ్మడిగా 28 మంది వలంటీర్లు రాజీనామా



రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్లకు చెందిన 28 మంది గ్రామ వాలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా గ్రామస్తులకు ఎంతో సేవ చేశామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో కీలకపాత్ర పోషించామన్నారు. తమ పరిధిలో గల ఇళ్లల్లో ఉన్న పెన్షదార్లకు ప్రతినెలా 1న క్రమం తప్పకుండా పెన్షను పంపిణీ చేశామన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా తమను విధులు నిర్వహించకుండా నిలిపివేయడం బాధాకరంగా ఉందన్నారు. ఇప్పుడు పింఛన్‌దారులు తమకు కాల్ చేసి పెన్షన్లు ఎప్పుడు వస్తాయని అడుగుతుంటే ఏమి చెప్ప లేని దుస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశా రు. తమను విధులలోకి తీసుకుంటారోనని నెల వరకు వేసిచూశామని, కానీ ఏమి ఫలించలేదన్నారు. అందుకే తాము వలంటీర్లగా రాజీనామా చేస్తున్నామని వారంతా వెల్లడించారు

పట్టణ కళాకారులకు ఆదర్శనందులు



నరసరావుపేట రూరల్: అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదర్శ కళా నిలయం ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో నిర్వహించిన నిరుద్యోత్సవంలో పట్టణానికి చెందిన కళాకారులు ప్రతిభ కనబర్చారు. బరంపేట మాతృ శివానంద కళాక్షేత్రంకు చెందిన కళాకారులు నృత్య ప్రదర్శనలో పాల్గొని ఆదర్శ నందులు కైవసం చేసుకున్నారు. ఎనిమిది విద్యార్థులు ఆదర్శనందులు పొందిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు శ్రావణి, డాక్టర్ పి.కృష్ణమాజు శ్రీకాంత్‌లను నిర్వాహకులను ఘనంగా సత్కరించారు..

విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం



శివునిబొమ్మ సెంటర్‌లో ఓ వ్యక్తికి కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి. డాక్టర్ గజ్జల, ఇతర డాక్టర్లు



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి సతీమణి డాక్టర్ సుష్మితారెడ్డి

- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలి
- ఇంటింటికీ తిరిగి ప్రచారం
- ఉత్సాహంగా పాల్గొన్న పార్టీ శ్రేణులు

నరసరావుపేట: ఎన్నికల్లో పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ అనీల్‌కుమార్‌యాదవ్‌తో పాటు తన విజయాన్ని కాంక్షిస్తూ వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆయన సతీమణి డాక్టర్ సుష్మితారెడ్డి గురువారం సాయంత్రం పట్టణంలోని శివునిబొమ్మ సెంటర్, ప్రకాష్‌నగర్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారితో కలిసి వైఎస్సార్‌సీపీ డాక్టర్ల బృందం ప్రచారంలో పాల్గొంది. ఇంటింటికీ, షాపులకు తిరుగుతూ ఓటర్లు, వ్యాపారులను స్వయంగా కలుకొని తమకు మద్దతు తెలియచేయాలని కోరారు. గత ఐదేళ్ల నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా నియోజకవర్గంలో అమలుచేసిన సంక్షేమం, చేసిన అభివృద్ధి గురించి ముద్రించిన కరపత్రాలను అందజేశారు. వారికి అందుతున్న పథకాలను గురించి అడిగి తెలుసుకున్నారు, సాంకేతిక కారణాలతో అందని వారికి మళ్లీ అధికారంలోకి రాగానే అమలుచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, స్వచ్ఛాంధ్ర, ముదిరాజు కార్పొరేషన్ డైరక్టర్లు ఎస్.సుజాతా పాల్, ఇయం.స్వామి, ఏపీఐఐసీ డైరక్టర్ కాకుమాను సదాశివరెడ్డి, డాక్టర్లు కారసాని శ్రీనివాసరెడ్డి, కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పేరం రాజనందరెడ్డి, పొన్నపాటి కొండారెడ్డి, నవులూరి శ్రీకాంతరెడ్డి, పాలూరి శ్రీనివాసరెడ్డి, మాజీ కౌన్సిలర్లు మాగులూరి రమణారెడ్డి, షేక్ రెహమాన్, జిల్లా కోశాధికారి ఎన్‌కే ఆంజనేయులు, నాయకులు వి.సాంబశివరావు, ఆరుదల సాంబశివరావు, మద్దిరామబ్రహ్మానందరావు, మిట్టపల్లి శేఖర్ పాల్గొన్నారు.

గిరిజనులు వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయండి

ట్రయకార్ రాష్ట్ర చైర్మన్ గుండా సురేంద్ర

నరసరావుపేట: పొరుషాల గడ్డ పల్నాడు జిల్లాలో వైఎస్సార్‌సీపీ పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న వారందరినీ గిరిజనులు తప్పకుండా బలపర్చి తమ అమూల్యమైన ఓటువేసి గెలిపించాలని ఏపీ షెడ్యూల్డు ట్రైబ్స్, కో ఆపరేటీవ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (టయకార్) చైర్మన్ గుండా సురేంద్ర కోరారు. గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లకాలంలో గిరిజనులకు చేసిన అభివృద్ధి గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉండగా గిరిజనులకు ఐదేళ్లలో రూ.5,950కోట్లు ఖర్చుచేస్తే సీఎం జగన్ రూ.19,471 కోట్లు ఇచ్చి వారిని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తీసుకొచ్చి ఉన్నతవర్గాలతో సమానంగా చూశారన్నారు. జిల్లాలోని గిరిజనులు అందరూ ఏకమై వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషిచేయాలన్నారు. పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పి.అనీల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డిలను గెలిపించాలని కోరారు. ట్రయకార్ డైరక్టర్, మాజీ కౌన్సిలర్ పాలపర్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ పాలనలోనే కల నెరవేరింది

- ఏడాదిలో వరికపూడిశెల పూర్తి చేస్తాం
- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

బొల్లాపల్లి: ఏడు దశాబ్దాల వరికెపూడిశెల కల వైఎస్సార్ సీపీ పాలనలో నేరవేరిందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బోడిపాలెం తండా గార్లదిన్నె, షోలాయపాలెం, గండిగనుమల, పైతండా, దొమలగుండం, తండాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో దేవాలయాల్లో పూజలు, చర్చిలో ప్రార్థనలు చేశారు.

ఆయా గ్రామాల్లో ప్రచారంలో ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడుకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ప్రధాన వీధుల్లో ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ వరికెపూడిశెల ఎత్తిపోతల పథకం ఏడాదిలో పూర్తి చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి నిర్మాణ పనులకు ప్రారంభించారని, పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రాంతంలోని చెరువులకు గలగల పారుతూ జలకళ సంతరించుకుంటాయని, నీటి సమస్య ఉండదని భరోసా ఇచ్చా రు. ఎత్తిపోతల పథకంకు అన్ని అనుమతులు వైఎస్సార్ సీపీ పాలనలో జగనన్న ఆధ్వర్యంలోనే వచ్చాయని గుర్తు చేశారు. గత పాలకులు శంకుస్థాపనలకే పరిమితమయ్యారని పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. మహిళల అభ్యున్నతకి పాటుపడిన ప్రభుత్వం వైఎస్సార్ సీపీ అని, గత చంద్రబాబు పాలనలో మహిళల కోసం ఎ పథకమైన అమలు చేశారని ప్రశ్నించారు. అసెంబ్లీలో మండల త్రాగునీటి సమస్య గురించి పలు పర్యాయాలు చర్చించామని, గత పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న జీవీ అసెంబ్లీలో ఎనాడైన నీటి సమస్య గురించి అడిగిన దాఖలాలు లేవని విమర్శించారు.



ప్రచారంలో వైఎస్సార్ సీపీ ప్రచారానికి నీరాజనం పలుకుతున్న ప్రజలు

శరవేగంగా ఆలయ పునర్నిర్మాణం



ఆలయ నమూనా

- రూ.5.5 కోట్లతో ఇస్సప్పాలెం అమ్మవారి ఆలయ నిర్మాణం
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.97 లక్షలు సీజీఎఫ్ నిధులు
- ఆలయ నిర్మాణానికి దాతల సహకారం
- మరో 20 రోజుల్లో ఉపపీఠం పనులు పూర్తి
- అనంతరం ప్రధానాలయం నిర్మాణం
- ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి కృషి



ఉపపీఠం పనులు జరుగుతున్న దృశ్యం

నరసరావుపేట రూరల్: ఇసప్పాలెంలోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 1976లో నిర్మాణం జరుపుకున్న ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. భక్తుల రద్దీ పెరగడం, ఆలయం చిన్నదిగా ఉండటంతో భక్తులకు అసౌకర్యంగా మారింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దాదాపు రూ.5.5 కోట్ల అంచనాలతో పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కృషితో దాదాపు రూ.97 లక్షలు కామన్ గుడ్ ఫండ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో పాటు ఆలయ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసి దాతల నుంచి విరాళాలు స్వీకరిస్తున్నారు. ఇప్పటికే దాదాపు రూ.1.2 కోట్లు దాతలు ఆలయ నిర్మాణానికి అందజేశారు. ఆలయ ఈవో టి.సుధాకర రెడ్డి పనులను పర్యవేక్షిస్తున్నారు.

ఆలయ నిర్మాణాన్ని పూర్తిగా రాతికట్టడంతో చేపడుతున్నారు. తూర్పు గోదావరికి చెందిన శిల్పి కర్రి శ్రీనివాసరావు నిర్మాణ పనులు చేపట్టారు. తమిళనాడులోని మహాబలిపురం, రామేశ్వరం, కుప్పం ప్రాంతాల నుంచి 15 మంది శిల్పులు నిర్మాణ పనుల్లో పాల్గొంటున్నారు. ప్రస్తుతం ఫౌండేషన్ పనులు పూర్తఅయ్యాయి. ఉపపీఠం పనులు జరుగుతున్నాయి.

ప్రచార హోరు.. జన హుషారు



ప్రచారంలో పాల్గొని ఫ్యాన్‌గుర్తు చూపిస్తున్న ఆర్యవైశ్య నాయకులు



పట్టణంలోని 25వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నరసరావుపేట: పట్టణంలో గురువారం పలుచోట్ల పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 31వ వార్డులో పార్టీ కార్యాలయాన్ని డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి ప్రారంభించారు. వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే బీసీసెల్ పట్టణ అధ్యక్షుడు అచ్చి శివకోటి ఆధ్వర్యంలో 25వ వార్డులో ప్రచారం నిర్వహించారు. దీంతో పాటు శివునిబొమ్మ సెంటర్‌లో నిర్వహించిన ప్రచారంలో ఆర్యవైశ్య నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. వార్డు కన్వీనర్ సయ్యద్ కరిముల్లా, మాజీ కౌన్సిలర్ కారుమంచి మీరావలి, భారతి కోటిరెడ్డి, మహమ్మద్ రఫీ, పెద్ద ఖాసింపీర, అత్తలూరి రవి, భవిరిశెట్టి నాగేశ్వరరావు, నాగిరెడ్డి, బాజీ, మస్తాన్, ఖాదర్ బాషా, పూర్ణయ, శివారెడ్డి, ఓబుల్ రెడ్డి, సుబ్రమణ్యం, భూరిషైదా, అల్తాజ్, మహబుజాని, జానీబాషా, ఇర్ఫాన్, దరియావలి, డీలర్ రఫీ, బషీర్, అభిమానులు పాల్గొన్నారు.

నరసరావుపేట రూరల్: వైఎస్సార్ సీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పెట్లూరివారిపాలెం సర్పంచ్ మేకల ముర శీమోహనరావు తెలిపారు. మండలంలోని పెట్లూరివారిపాలెంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్‌యాదవ్‌లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. గత ఐదేళ్ల కాలంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు, రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఇంటింటికీ సంక్షేమాన్ని అందించిన ఘనత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరసింహా, పార్టీ నాయకులు చల్లా నారపరెడ్డి పాల్గొన్నారు.



31వ వార్డులో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న డాక్టర్ గజ్జల సుధీర్



ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ మేకల మురళి, ఉప సర్పంచ్ నరసింహా

మేమేం పాపం చేశామయ్యా

- ప్రతిపక్షాల నిర్వాకంపై దుమ్మెత్తిపోసిన అవ్వా–తాతలు
- పింఛన్‌దారులను వీడని కష్టాలు
- పింఛన్ల కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు



యడ్లపాడులోని ఎస్‌బీఐ బయట ఎండలో క్యూకట్టిన పింఛన్ దారులు



గణపవరంలో బీసీ పాయింట్ వద్ద పడిగాపులు ..

యడ్లపాడు, ఈపూరు: వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రతినెలా ఒకటో తేదీ తెల్లవారుజాము నుంచే లబ్ధిదారులు వలంటీర్ల ద్వారా పింఛన్ సొమ్ము అందుకునే వారు. కూటమి పార్టీల కుట్ర కారణంగా గతరెండు నెలలుగా పింఛన్ సొమ్ములు అందుకోవడం ప్రహసనంగా మారుతోంది. గతనెల సచివాలయాల వద్ద పడిగాపుల కాసిన అవ్వాతాతలు ఈసారి బ్యాంకుల వద్దకు వచ్చి మరిన్ని ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి ఆటోల్లో ప్రయాణించడం, జనం ఎక్కువగా ఉన్నందున బ్యాంకుల వద్ద గంటల తరబడి వేచి ఉండటం, ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున అందుకు సరిపడ వసతులు అక్కడ లభించక పోవడంతో వృద్ధుల బాధ మాటల్లో వర్ణించలేము. ఈరోజైన తమ పెన్షన్ డబ్బులు చేతికి అందుతాయా లేక మరో రోజు ఈ ఇక్కట్లు పడాల్సిందేన అంటూ ఆందోళనకు గురవుతున్నారు. బ్యాంకుల్లో ఒక్కసారిగా వచ్చిన వారికి కూర్చునేందుకు..దాహార్తి వేసే తాగేందుకు నీరు లేవంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెన్షన్ కోసం బ్యాంక్ పాస్‌బుక్‌తో వస్తే ఆధార్ కార్డు కావాలని అడగటంతో దానికి కోసం పక్కన వాళ్లచే కుటుంబ సభ్యులకు ఫోన్లు చేసి తెప్పించుకునే వాళ్లు, ఎవరూ లేని వారు నేరుగా తిరిగి ఇంటికి వెళ్లి రావాల్సి వస్తుంది. వారి పింఛన్ కష్టాలు వారి మాటల్లోనే....

ఇంటికొచ్చి ఇచ్చేవాడు పింఛన్



ఎప్పుడు ఒకటో తేదీనే వలంటీర్ ఇంటికే వచ్చి పింఛన్ ఇచ్చేవాడు. పింఛన్ కోసం ఉన్నవ గ్రామంనుంచి యడ్లపాడు 5 కిమీ వచ్చా. ఇక్కడ బ్యాంక్‌లో పాస్‌బుక్ చూసిన అధికారులు ఇన్‌యాక్టివ్‌లో ఉంది. ఆధార్‌కార్డు యాక్టివ్ చేసుకోవాలన్నారు. దీనికోసం ఇంకోరోజు వృథా అవుతోంది. వలంటీర్ లేని ఇబ్బంది స్పష్టంగా కనిపిస్తోంది. పాత కష్టాలు మళ్లీ వచ్చాయనిపిస్తోంది.

–కొండెపొగ రవి, ఉన్నవ

ఈ కష్టం మళ్లీ రాకూడదు!



పింఛన్ కోసం గంటల తరబడి లైన్‌లో నిలబడాల్సి వస్తుందని, ఇలాంటి కష్టం గతంలో ఎప్పుడూ పడలేదు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు లేవు. ఇది కావాలని చంద్రబాబు ఇంకొందరు కలసి చేసిన దుశ్చర్య.

–ఆదెమ్మ, ఈపూరు

పింఛన్ కోసం రోడ్డెక్కించారు



గత కొన్ని సంవత్సరాలుగా వలంటీర్ల వచ్చి పింఛన్ ఇళ్ల వద్ద ఇస్తుంటే మాకు అర్థం కాలేదు. ఇప్పుడు బ్యాంక్‌కు వచ్చి తీసుకోవాలంటే నరక యాతన అనుభవిస్తున్నాం. ఇలానే ప్రతినెలా అయితే పింఛన్ కోసం వచ్చేవారు నానా ఇబ్బందులు పడతారని అన్నారు.

–సామ్రాజ్యం, ఈపూరు

ఎంత పనిచేశావు బాబు!



మాది శానంపూడి గ్రామం నాపేరు పాపసాని మంగమ్మ నేను ఉదయం 10 గంటలకు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకుకు వచ్చా. నా బ్యాంకు ఖాతాలో గడిచిన ఆరు నెలలు నుంచి ఆర్థిక లావాదేవీల నిర్వాహణ లేనందున మా గ్రామంలోని బ్యాంకు మిత్ర బ్యాంకుకు వెళ్లమని చెప్పింది. దీంతో ఉదయం నుంచి పడికాపులు కాస్తున్నా ఎట్టకేలకు మధ్యాహ్నం 2 గంటలకు సమస్య పరిష్కారించి నగదు ఇచ్చారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తెల్లవారుజామున మాఇంటికి వలంటీరు ఇచ్చి నేరుగా పింఛను నగదు అందజేశారు. ఇలాంటి ఆగచాట్లు నుంచి మాకు విముక్తి కల్గించాలి.

– పాపసాని మంగమ్మ, శానంపూడి

పొద్దున్నే పింఛన్ చేతికిచ్చేవారు



తెల్లవారుజామున మేము నిద్రలేవక ముందే వలంటీర్ ఇంటి తలుపు కొట్టి పింఛన్ ఇచ్చేవాడు. ముసులోళ్లు, మోకాళ్లు అరిగి నడవలేని వారు సైతం ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో బ్యాంకుల కొచ్చి చూడండి. ఖాతాల్లో డబ్బులు పడ్డాయో లేదోనని ఆందోళన, పడితే వాటిని తీసుకోవడం చేతగాక ఇబ్బందులు. వీళ్లను ఇబ్బందులు పాలు చేస్తే ఏం వస్తుంది. పాపం, శాపం తప్పా.

–యాదలి అన్నపూర్ణమ్మ, యడ్లపాడు ఎస్సీకాలనీ

కూటమిలో ఇమడ లేక.. గుడ్‌బై చెప్పేశారు!

- మళ్లీ వైఎస్సార్ సీపీలో చేరిన డ్వాక్రా మహిళా లీడర్ కృష్ణకుమారి
- కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి



శివసంజీవయ్యకాలనీ వాసులతో ఎమ్మెల్యే అభ్యర్థి

నరసరావుపేట: పట్టణంలోని ఐదో వార్డు పరిధిలో గల శివసంజీవయ్యకాలనీకి చెందిన 10 వడియరాజుల కుటుంబాలకు చెందిన పురుషులు, మహిళలు గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీ కార్యాలయంలో వారందరికీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బీసీలకు అమలుచేసిన సంక్షేమంతో ఆకర్షితులై వారందరూ టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారన్నారు. వారందరికీ అభినందలు తెలియచేశారు. అలాగే పట్టణంలోని 23వ వార్డుకు చెందిన డ్వాక్రా మహిళా లీడర్, రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టు నిర్వాహకురాలు పూనూరి కృష్ణకుమారిని పార్టీలో చేర్చుకున్నారు. ఇటీవలనే ఆమె వైఎస్సార్ సీపీ నుంచి టీడీపీలో చేరారు. ఆ పార్టీలో ఇమడ లేక ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆహ్వానం మేరకు మళ్లీ వైఎస్సార్ సీపీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు కాపులపల్లి ఆదిరెడ్డి, కందుల ఎజ్రా, యర్రంశెట్టి రాము, బాబ్జీ, పల్లపు అంజయ్య, బత్తుల లక్ష్మీ పద్మలత, ద్వారక పాల్గొన్నారు.

రామకృష్ణకు సన్మానం

సత్తెనపల్లి: ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణకు డాక్టరేట్ సందర్భంగా ఆర్యవైశ్య సేవా సమితి, ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ఆర్యవైశ్య సేవా సమితి అధ్యక్షుడు వెలుగురి శరత్, 24వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, షేక్ మహమ్మద్ గని తదితరులు పాల్గొన్నారు.